ప్రజాశక్తి
శనివారం 15 జూన్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఉసురు తీసిన ఉపాధి వేట

ఘోర రోడ్డు ప్రమాదంతో రోడ్డున కుటుంబాలు

ప్రజాశక్తి - అమలాపురం : చేపల వేటనే నమ్ముకున్న గంగపుత్రులు వారు. చేపలు పడితేగాని ఐదువేళ్లు నోట్లోకి వెళ్లలేని పరిస్థితి. వేట లేకుంటే ఆరోజు ఇంటిల్లపాదీ పస్తులుండాల్సిందే. వేట విరామం కావడంతో వారి ఉపాధికి గండి పడింది. ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లోని చెరువుల్లో చేపల పట్టుబడికి వెళ్తుంటారు. కుటుంబం కోసం ఇలా ఎంత దూరమైనా ఉపాధి వేట సాగిస్తుంటారు. ఈ ఉపాధి వేటే వారి ఉసురు తీసింది. కృష్ణాజిల్లా సీతనపల్లి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. ఈ ఘటనతో జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస.యానాంకు చెందిన రేవు భూషణం(26), పెసంగి కనకరాజు(34), కాట్రేనికోన మండలం

మనవరాలిని ఎత్తుకుని రోధిస్తున్న నాగరాజు తల్లి సూర్యావతి

రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనాలు; మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో మృతదేహాలు (అంతర్‌చిత్రం)

గెద్దనాపల్లికి చెందిన మాగాపు నాగరాజు(32), చింతా లోవరాజు(31), కాకినాడ జిల్లా కరపకు చెందిన గండి ధర్మవరప్రసాద్(27) మృతి చెందారు. మరో ఐదుగురు కరప మండలం గొర్రిపూడికి చెందిన మేడిశెట్టి మహేష్‌కుమార్, గెద్దనాపల్లికి చెందిన చింతా దుర్గాప్రసాద్, ఎస్.యానాంకు చెందిన రేవు జ్ఞానేశ్వరరావు, (మిగతా 2లో)

ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి కొల్లు, కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి నయీం తదితరులు

క్షతగాత్రులకు మంత్రి కొల్లు పరామర్శ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా కత్తివెన్ను మండలం సీతనపల్లి గ్రామం వద్ద 216 జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మతి చెందడం పట్ల రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. మచిలీపట్నంలో ప్రభుత్వ సార్వజన ఆసుపత్రిలో మతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆయన శుక్రవారం (మిగతా 2లో)

భీతావహంగా ఘటనా స్థలి

మృతులంతా శ్రమ జీవులే

కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం శీతనపల్లి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాద దృశ్యాలు స్థానికులను బీతావహులను చేశాయి. ప్రమాద తీవ్రతకు మృతదేహాలు చెల్లాచెదురుగా తలో దిక్కున పడ్డాయి. రెండు వాహనాల డ్రైవర్ల మృతదేహాలు క్యాబిన్లలో ఇరుక్కుపోయాయి. వారి మృతదేహాలను క్యాబిన్ల నుండి బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ప్రమాద స్థలిలో భయానక వాతావరణం నెలకొంది. ఈ రోడ్డు ప్రమాదంలో ఆరుగుదురు దుర్మరణం చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా శ్రమజీవలే. కుటుంబాలను పోషించుకునేందుకు ఉపాధి కోసం చేపల పట్టుబడికి వెళుతుండగా, రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు వారిని కబలించింది. మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో మృతులు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులు, బంధువుల ఆర్తనాదాలు అందరికీ కన్నీరుతెప్పించాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చూపనుల కళ్లు సైతం చెమర్చాయి.

శాఖలు ఖరారు

- కొల్లుకు ఎక్సైజ్, గనులు
- సారథికి సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మంత్రులకు శాఖలను కేటాయించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్న మచిలీపట్నం ఎమ్మెల్యే కొల్లు రవీంద్రకు, నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్ధసారధిలకు మంత్రి వర్గంలో కీలకశాఖలను కేటాయించారు. కొల్లు రవీంద్రకు గనులు, ఎక్సైజ్ శాఖలను కేటాయించారు. పార్ధసారధికి సమాచారం, పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖలను అప్పగించారు. రవీంద్ర, పార్ధసారధికి గతంలో మంత్రులుగా బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉంది. కొల్లు రవీంద్ర మచిలీపట్నం అసెంబ్లీ నుంచి 2014 ఎన్నికల్లో గెలుపొంది మొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు మంత్రివర్గంలో ఎక్సైజ్, బిసి సంక్షేమం, క్రీడలు, న్యాయ శాఖ మంత్రిగా ఆరుశాఖలకు బాధ్యతలు నిర్వర్తించారు. అప్పటిలాగా ఇప్పడు ఎక్సైజ్‌శాఖ బాధ్యతలు కొల్లుకు అప్పగించారు. ఇతరశాఖలకు సంబంధించి మార్పు జరిగింది. గనుల శాఖను అదనంగా కేటాయించారు. కృష్ణాజిల్లా ఉయ్యూరు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కొలుసు పార్థసారధి రెండుసార్లు కాంగ్రెస్ నుంచి, మరోసారి వైసిపి నుండి గెలుపొందారు. మూడుసార్లు ఎంఎల్‌ఎగా ఎన్నికైన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో వ్యవసాయ, పశు సంవర్ధకశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. ఈక్రమంలోనే ఆయన టిడిపిలో చేరారు. ఏలూరు జిల్లా నూజివీడు నుండి టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. టిడిపి ప్రభుత్వం ఆయనకు కీలకశాఖలను కేటాయించింది.

సివిల్స్ ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- 16న విజయవాడలోని 25 కేంద్రాల్లో పరీక్ష
- అభ్యర్థులు 11,112 మంది

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 16వ తేదీన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2024కు విజయవాడలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సివిల్స్ ప్రిలిమ్స్‌పై శుక్రవారం ఆయన కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరిశీలకులు సుబ్రహ్మణ్యంతో కలిసి పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్లు, సహాయ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణ సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ విజయవాడలో 25 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షకు 11,112 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష జరుగుతాయని తెలిపారు. 25 మంది రూట్ అధికారులు, 25 మంది సూపర్‌వైజర్లు, 25 మంది సహాయ సూపర్‌వైజర్లు పరీక్ష నిర్వహణను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, విద్యుత్ తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అదనపు బస్సులను నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీల నిఘా, జామర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో జెసి పి.సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోరాటాలతో మార్పు

పర్సా శత జయంతి సభలో బి.వి.రాఘవులు

వార్త మెయిన్‌లో

పర్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు బి.వి.రాఘవులు, సిహెచ్.నర్సింగరావు, వి.ఉమామహేశ్వరరావు, ఎ.వి.నాగేశ్వరరావు, మంతెన సీతారాం, కె.సుబ్బరావమ్మ, కె.ఉమామహేశ్వరరావు, ధనలక్ష్మి, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు

సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేద్దాం

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి సారథి

వార్త 4లో

మంత్రి కె.పార్థసారథిని కలిసిని సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది ఎల్.స్వర్ణలత, పి.కిరణ్ కుమార్, టి.కస్తూరిబాయి, ఒ.మధుసూధన్‌రావు, సీవీ కష్ణారెడ్డి, బి.పూర్ణచంద్రరావు, జీవీ ప్రసాద్, ఎం.భాస్కర్ నారాయణ, యు.సురేంద్రనాథ్, ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, వీవీ ప్రసాద్ తదితరులు

పార్క్‌ను అభివృద్ధి చేయండి

విఎంసి కమిషనర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం 10వ డివిజన్లో పర్యటించారు. మారుతి కోఆపరేటివ్ ఎంప్లాయిస్ కాలనీలోగల అక్కినేని పూర్ణచంద్రరావు పార్క్‌ను పరిశీలించారు. పార్క్‌లో వాకర్ల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్‌ను, ఓపెన్ జిమ్ ఐటమ్స్, చిన్నారులకు ప్లే ఐటమ్స్, ఆరోగ్యమైన గ్రీనరీ పెంచాలన్నారు. పార్క్ వెనుక భాగంలో గల మెడిటేషన్ హాల్‌ను విఎంసికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో పదో డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ, రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర రావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, తిలక్ పాల్గొన్నారు.

స్టామ్ వాటర్ డ్రైనేజీని బ్లాక్ చేస్తే భారీ జరిమానా

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం బెంజ్ సర్కిల్‌లో డ్రైన్లను పరిశీలించారు. వర్షం నీరు రోడ్డుపై నిల్వ ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నందున అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైన్లలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్(ఇంటర్నెట్ కేబుల్స్), ప్లాస్టిక్ బాటిల్స్, బస్తాలు, పెట్ బాటిల్స్, బట్టలు, చెప్పులు, ఇతరితరా వ్యర్థాలను గమనించారు. డ్రైనలలో వర్షపు నీటి ప్రవాహాన్ని ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ తీవ్రంగా భంగం కలిగించడం గమనించి బ్రాడ్బ్యాండ్ సేవా సంస్థలకు భారీ జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన శానిటరీ సెక్రెటరీని సస్పెండ్ చేయాలని, శానిటరీ ఇన్స్పెక్టర్, ఏఈలకు షోకాస్ నోటీసును జారీ చేయాలని ఆదేశించారు. నగరంలో 51 పనులను 293.02 లక్షల వ్యయంతో వర్షపు నీరు ఎక్కడ రోడ్డుమీద నిలవకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

పటిష్టంగా గోవధ నిషేధ చట్టం అమలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : గోవధ నిషేధ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. నరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా జంతు సంక్షేమ సంఘం చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన రెవెన్యూ, పోలీస్, నగరపాలక సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోవధ నిషేద చట్టం అమలుపై సొసైటీ ఫర్ ప్రివెన్షన్ అఫ్ క్రూయాల్టీ టు యానిమల్స్ (ఎస్పీసిఏ) సమావేశాన్ని నిర్వహించారు.

డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దష్టి పెట్టండి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : వర్షాకాలాన్ని దష్టిలో పెట్టుకొని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీరు నిల్వను అరికట్టేందుకు డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపరచడం, పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై శుక్రవారం ఆయన కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గ్రామీణాభివద్ధి, మునిసిపల్, గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మురుగునీటి పారుదల వ్యవస్థల్లో లోపాలను గుర్తించి, తక్షణమే సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి డ్రెయినేజీ వ్యవస్థ సజావుగా సాగేలా చర్యలు తీసుకొని దోమల వ్యాప్తికి అడ్డుకట్ట వేయడంతోపాటు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యమివ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దష్టిలో పెట్టుకొని వర్షపు నీరు, మురుగునీరు ఎప్పటికప్పుడు పారుదల జరిగేలా డ్రెయినేజీ వ్యవస్థలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో పురపాలక సంస్థ నిధులను వినియోగించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మేజర్ పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధులతో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకునేలా ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. మైనర్ పంచాయతీల్లో డ్రెయినేజీ వ్యవస్థలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు ఎక్కడైతే మురుగునీరు, వర్షపునీరు నిల్వ ఉండే అవకాశముందో ఆయా ప్రాంతాలను ముందుగానే గుర్తించి..సమీపంలో ఇంకుడు గుంతలు తవ్వి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్లు వారి పరిధిలోని అధికారులతో గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులతో ప్రతివారం మురుగునీరు పారుదల, డ్రెయినేజీ అభివద్ధిపై సమీక్ష నిర్వహించి లోపాలను సరిదిద్దేలా నిరంతరం కషిచేయాలన్నారు. డ్రెయినేజీ అభివద్ధి చేసి సజావుగా మురుగునీరు పారుదలయ్యేలా చేస్తే దోమల వ్యాప్తిని సాధ్యమైనంత వరకు నివారించి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టగలుగుతామని జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. పరిశుద్ధమైన తాగునీరు సరఫరా చేయడంతోపాటు పారిశుధ్యంపై ప్రత్యేక దష్టి పెట్టి అతిసార వంటి వ్యాధులు ప్రబలకుండా ముందుగానే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో కాంప్రెహెన్సివ్ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ (సీపీడబ్ల్యూఎస్), పైప్‌లైన్ వాటర్ సప్లయ్ (పీడబ్ల్యూఎస్) తదితర నీటి పథకాల వ్యవస్థల పరిరక్షణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి లీకేజీలు లేకుండా చూడాలని.. నిరంతర తనిఖీల ద్వారా ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్‌సిఎపిలో విజయవాడకు మెరుగైన ర్యాంకుకు కషి

క్యాంపు కార్యాలయంలో జరిగిన మరో సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ)లో విజయవాడకు మెరుగైన ర్యాంకు సాధన దిశగా కషిచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా చూడటం, రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద అవుటపల్లి-గొల్లపూడి బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి నున్న, జక్కంపూడి, అంబాపురం ప్రాంతాల్లో విద్యుత్ హెచ్‌టీ లైన్లు తొలగించాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి నూతన లైన్లను ఏర్పాటు చేసేందుకు త్వరగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ డీవీ రమణ, నేషనల్ హైవేస్ పీడీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ఆటో కంపెనీల నకిలీ స్పేర్ పార్ట్స్ వ్యాపారి అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో కంపెనీల నకిలీ స్పేర్‌పార్టులను విక్రయిస్తూ భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్న వ్యాపారిని విజయవాడ సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి, ఐపిసి సెక్షన్ 420 కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన ఈనెల 6వ తేదీన చోటు చేసుకుంది. పాయకాపురంలోని విశాలాంధ్రకాలనీలో నివాసముంటున్న పూలకుండి శ్రీకాంత్ బావాజీపేట రెండో లైన్‌లో శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో గత రెండేళ్ల నుండి ఆటో స్పేర్ పార్ట్స్ విక్రయించే షాపు నిర్వహిస్తున్నాడు. పిఐఎజిజిఐఒ (పియాగియో) కంపెనీతోపాటు మహింద్రా అండ్ మహింద్రా కంపెనీలకు చెందిన ఆటో స్పేర్‌పార్ట్‌లను మాత్రమే తన షాపు ద్వారా వినియోగదారులకు విక్రయించాల్సి ఉంది. కానీ గత కొంత కాలంగా కంపెనీల స్పేర్ పార్ట్స్‌కు బదులు, అతి తక్కువకు వచ్చే నకిలీ స్పేర్ పార్టులను ఈ షాపు ద్వారా విక్రయిస్తూ భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నట్లు మహింద్రా అండ్ మహింద్రా కంపెనీ లీగల్ ఇన్వెస్టిగేటర్ విచారణలో బట్టబయలైంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్‌పై సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో కంపెనీ ఇన్వెష్టగేటర్ ఫిర్యాదు చేశారు. స్టేషన్ ఎస్ఐ ఎస్ దుర్గాభవానీ నిందితుడిపై ఐపిసి సెక్షన్ 420 కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE: VIJAYAWADA
E.A. 224/2019
EP 29/2018
O.S. 294/2015

Between:-
Bandaru Lakshmi KanthaRao ...Petitioner/DHR
Vs
Bheemireddy Siva Reddy, S/o Nagireddy, Flot No.204, Velagapudi Apartment, Garapati Brahmaiah Street, Ayyappa Nagar, Patamatalanka, Vijayawada, NTR District. ...Respondant/JDR

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్/జెడిఆర్ కు నోటీసులను అందజేయ నిమిత్తం ది.05-07-2024 వ తేదీకి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా:05-07-2024

విజయవాడ,
13-06-2024

S.Rajendra Prasad,
K.Padmaja,
Advocates for Petitioner/DHR
Vijayawada.

మొదటిపేజీ తరువాయి

ఉసురు తీసిన ఉపాధి వేట

మల్లాడి శ్రీకాంత్, సంగాని నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు.

కన్నబిడ్డను చూడకుండానే...

ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంకు చెందిన రేవు భూషణం, పెసంగి కనకరాజు, రేవు గణేశ్వరరావు, సంగాని నాగేంద్రబాబు చెరువు చేపల పట్టుబడి నిమిత్తం శుక్రవారం తెల్లవారుజామున వ్యాన్‌పై కృష్ణా జిల్లాకు పయనమయ్యారు. కృష్ణా జిల్లా సీతనపల్లి వద్ద ప్రమాదానికి గురి కావడంతో భూషణం(26), కనకరాజు(34) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. భూషణంకు ఇటీవలే వివాహం అయ్యింది. ప్రస్తుతం అతని భార్య గర్భిణి. పుట్టబోయే బిడ్డ కోసం ఎన్నో కలలు కన్నాడు. బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని భార్యను కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు. ఎలాంటి లోటు చేయకూడదని దొరిక పనిచేస్తూ ఉన్నదానితోనే సంతోషంగా గడుపుతున్నాడు. ఈ సమయంలో రోడ్డుప్రమాదంలో భూషణం మృతి చెందడంతో భార్య, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. బిడ్డను కూడా చూడకుండానే వెళ్లిపోయావంటూ అతని భార్య రోదిస్తున్న తీరు అందర్నీ కంట తడిపెట్టించింది. ఘటన తెలిసిన వెంటనే ఎంపిటిసి పెట్టా అప్పారావు, గ్రామ పెద్దలు కుటుంబాన్ని పరామర్శించారు.

అనాథలైన తల్లి, కుమార్తె

ఇదే ప్రమాదంలో మృత్యువాత పడిన కాట్రేనికోన మండలం గెద్దనా పల్లికి చెందిన మాగాపు నాగరాజు కుటుంబం పరిస్థితి మరీ దయణీయం. నాగరాజుకు తల్లి సూర్యావతి, భార్య, కుమారుడు సతీష్, కుమార్తె చంద్రిక ఉన్నారు. కొంతకాలం క్రితం విబేధాల నేపథ్యంలో నాగరాజు భార్య కుమారుడిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి తల్లి సూర్యావతి, కుమార్తె చంద్రికకు నాగారాజే అన్నీ తానై చూసుకుంటున్నాడు. నాగరాజు మరణ వార్తతో తల్లి సూర్యావతి, మనవరాలు చంద్రికతో బోరును విలపిస్తోంది. కుటుంబానికి ఆసరాగా ఉన్న కొడుకును కోల్పోవడం, ఒంటరైన మనవరాలిని పరిస్థితి ఏంటి? అని రోదిస్తున్న తీరు కలిచివేస్తోంది.

ఇదే గ్రామానికి చెందిన చింతా వీర వెంకట సత్యనారాయణకు ఐదుగురు కుమారులు. మూఢం కుమారుడు చింతా లోవరాజు మరణించగా, రెండో కుమారుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు లోవరాజుకు భార్య విజయలక్ష్మి కుమార్తె దేవిశ్రీ, కుమారుడు హేమంత్ ఉన్నారు. చిన్నారులైన పిల్లలతో లోవరాజు భార్య కన్నీరుమున్నీరైంది. ఇంటి యాజమానిని కోల్పోవడంతో తనకు దిక్కెవరు అంటూ రోధిస్తున్న ఆమెను ఆపడం ఎవరితరమూ కావడం లేదు.

ఆధారాన్ని కోల్పోయి...

కృష్ణజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మవరప్రసాద్(27) మృతి చెందాడు. మతునికి భార్య వరలక్ష్మి, ఏడాదిన్నరపాప ఉంది. వరలక్ష్మి ప్రస్తుతం నిండు గర్భిణి. తండ్రి సత్యనారాయణ వికలాంగుడు, తల్లి వరలక్ష్మి వినికిడి లోపం, తాత ధర్మారావు వద్ధుడు. వీరంతా ధర్మవరప్రసాద్‌పైనే ఆధారపడి బతుకుతున్నారు. ధర్మ మృతితో ఆ కుటుంబం షాక్‌లో ఉంది. తమకు దిక్కెవరంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

క్షతగాత్రులకు మంత్రి కొల్లు పరామర్శ

పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. నష్టపరిహారం త్వరగా అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తదితరులు ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య చికిత్స గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ ప్రమాదం జరిగిన తీరు, ఘటనా స్థలంలో పరిస్థితులు మంత్రికి, కలెక్టర్‌కు వివరించారు. మంత్రి వెంట మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.ఎస్.రమేష్ కుమార్, బందరు ఆర్డిఓ ఎం.వాణి తదితరులు ఉన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పెడన ఎంఎల్‌ఎ కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. మృతులకు ఆయన సంతాపం తెలిపారు. క్షతగ్రాతులకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ ప్రమాదంపై ఎంపీ వల్లభనేని బాలశౌరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ప్రకటన
మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో (కృష్ణాజిల్లా)
ఓ.యస్.నెం. 143/2020

బిట్వీన్ :
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు కార్పొరేషన్ బ్యాంక్), చల్లపల్లి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, చల్లపల్లి గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా .... వాది

మరియు

1. పడమట అంకవరప్రసాద్
2. పడమట సంజీవరావు .... ప్రతివాదులు

టు,
2వ ప్రతివాది : పడమట సంజీవరావు, తండ్రి : సుబ్బారావు, హిందువు, వయస్సు 53 సం॥లు, ఉద్యోగం, రీజనల్ వర్క్‌షాపు, అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్టు ఆఫీస్, విజయవాడ-3, నివాసం : డోర్ నెం. 7-93ఎ, కేరాఫ్ జి.డి. శంకరరావు, గోవిందరాజులు అగ్రహారం, పాలబజార్, ప్రసాదంపాడు, విజయవాడ-8, విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో దావా సమను నోటీసు నిమిత్తం 2వ ప్రతివాది అయిన మీకు ది. 9-7-2024 తేదీకి వాయిదా అయివున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల పై నెంబరు దావాను మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 9-7-2024

ఇట్లు
వీరమాచనేని శ్రీహరి, బి.ఎ., బి.ఎల్.,
న్యాయవాది,
అవనిగడ్డ మరియు మొవ్వ.
సెల్ : 9441582586

గుడివాడలో రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

చల్లపల్లి మండలంలో...

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

ప్రజాశక్తి - గుడివాడ : రక్తదానంపై అవగాహన కలిగి ఉండి ప్రాణదాతలు అవ్వాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే రాము స్వగృహంలో వికెఆర్ అండ్ విఎన్‌బి ఇంజనీరింగ్ బ్లడ్ డోనార్స్ సెల్ ఆధ్వర్యంలో బ్లడ్ డోనార్స్ డే కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేసిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాము సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే రక్తదానం ద్వారా ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలో ఉన్నవారికి పునర్జీవం లభిస్తుందన్నారు. రక్తదానంపై అపోహలను నమ్మవద్దన్నారు. రక్తదానం చేసిన తర్వాత రక్తం తిరిగి ఉత్పత్తి అవుతుందన్నారు. నా వ్యక్తిగతంగా నేను ఇప్పటివరకు 35కు పైగా రక్త దానం చేశానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, అకాడమిక్ డీన్ కళ్యాణ్ కుమార్, ప్రొఫెసర్ దాశరధి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయటం ప్రశంసనీయమని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దండమూడి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం చల్లపల్లి నారాయణరావు నగర్ గౌసియా మస్జిద్ ఆవరణలో ఇస్లామిక్ హెల్పర్స్ టీమ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు వైద్య సిబ్బంది తరలిరాగా యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఇస్లామిక్ హెల్పర్స్ టీమ్ ప్రతినిధులు షేక్ అబూ తాలీబ్, అబ్దుల్ అర్షద్, అబ్దుల్ రౌఫ్, షేక్ బాజీ, షేక్ ఫరిద్ బాబా, అబ్దుల్ సమీర్, యూసుఫ్, ఖాదర్ బాషా, నజీర్, సుభాని, ఇబు తదితరులు శిబిరం పర్యవేక్షిస్తూ రక్తదానం చేశారు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు షరీఫ్, ముస్లిం పెద్దలు షేక్ నబీఘోరీ, హమీద్ పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ఎక్సైజ్, మైన్స్ శాఖ మంత్రి గా పదవీ చేపట్టి శుక్రవారం తొలి సారిగా మచిలీపట్నం వచ్చిన కొల్లు రవీంద్ర కు కూటమి శ్రేణులు అడుగడుగునా ఘనంగా అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నగర ప్రధాన రహదారులు గుండాసాగిన విజయోత్సవ ర్యాలీలో వేలాది మంది టిడిపి,జన సేన కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక మూడు స్తంభాల సెంటర్ నుండి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ కోనేరు సెంటర్, రేవతి సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా లక్ష్మి టాకీస్ సెంటర్ నుండి చిలకల పూడి,పరసుపేట, రామానాయుడు,కోటవారి తుళ్ల సెంటర్, జవ్వారు పేట నుండి పార్టీ కార్యాలయం వరకు సాగింది. ఈ విజయోత్సవ ర్యాలీ లో టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు,జన సేన నియోజక వర్గ ఇంఛార్జి బండి.రామకష్ణ,కూటమి నాయకులు,పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నూతన విద్యా సంవత్సరం వరకు పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులకు బస్సు పాసులు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఇస్తున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాలికలకు పదో తరగతి వరకు, 12 సంవత్సరాల వయసు వరకు ఉచిత బస్సు పాసులు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నివాస స్థలము నుండి పాఠశాలకు 20 కిలోమీటర్ల దూరం వరకు ఈ బస్సు పాసులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉచిత పాసులు తీసుకునేందుకు విద్యార్థులు పాఠశాల నుండి స్టడీ సర్టిఫికెట్ను, ఆధార్ కార్డు కాపీను, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని డిపో నందు రూ 50 రూపాయలు చెల్లించి పొందవచ్చునని తెలిపారు. ఈ ఉచిత బస్సు పాసులు ఏప్రిల్ 30 2025 వరకు ఉపయోగపడతాయని, అర్హులైన విద్యార్థులు ఈ ఉచిత బస్సు పాసులను తీసుకోవలసినదిగా తెలియజేశారు. అదేవిధంగా హైస్కూల్ కళాశాల విద్యార్థులు విద్యార్థులకు రాయితీ పాసులు కూడా ఇవ్వను న్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియో గించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు బండి రామకృష్ణ

పవన్‌కు ఉపముఖ్యమంత్రి పదవి పట్ల హర్షం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ఉపముఖ్యమంత్రి తో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ ,సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ పర్యావరణ శాఖ అలాగే రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కు గనులు, ఎక్సైజ్, జియాలజి శాఖలు కేటాయించడం పట్ల మచిలీపట్నం జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులతో కలిసి స్వీట్స్ పంచి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మచిలీపట్నంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, గల్లా తిమోతి, మహమ్మద్ సమీర్, వంపు గడవల చౌదరి, బోట్ల నాగబాబు, కొక్కు లక్ష్మణ, సుదర్శన్ పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవాలి

ప్రజాశక్తి-మోపిదేవి : రాష్ట్రంలో ఘన విజయం సాధించిన కూటమి నేతలు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకురావాలని కృష్ణా జిల్లా సిపిఎం కార్యదర్శి వై నరసింహారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మోపిదేవిలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల అనంతర పరిణామాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బండి ఆదిశేషులు, రాజశేఖర్, మద్దాల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై.నరసింహారావు

ఎంఎల్ఏ బోడేప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

బోడే ప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన బోడే ప్రసాద్‌ను కంకిపాడు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కలిసి శుక్రవారం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వణుకురు విక్రమ్, అన్నవరపు శివపార్వతి, గాజులపల్లి పాలయ్య, వక్కలగడ్డ వెంకటేశ్వరరావు, వక్కలగడ్డ కష్ణమూర్తి, గాజుల పల్లి కోటయ్య, గడ్డం వెంకటేశ్వరరావు, ఎలవర్తి వెంకట్రావు, పులిగేటి రామానుజ, ముల్లపూడి భాస్కరరావు, సుబ్రహ్మణ్యం, వడ్డాది వెంకటేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు..

పలువురికి పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల అనారో గ్యానికి గురై కోలుకొంటున్న చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారిని శుక్రవారం మధ్యాహ్నం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల సర్పంచ్ కృష్ణకుమారి సోదరుడు మృతి చెందిన విషయం తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల మాతవియోగానికి గురైన జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ ను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఉస్మాన్ షరీఫ్ ను, ఆయన సోదరులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు తుటారం ప్రసాద్, కొడాలి మురళి, జనసేన పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, పెద్దలు జీవీ తాతారావు, టీడీపీ నాయకులు రావి చంద్రశేఖర్ (చిట్టి), మాజీ వైస్ ఎంపీపీ మెండు ఏడుకొండలు, షేక్ సిలార్, రాయవరపు నాంచారయ్య పాల్గొన్నారు.

ముస్లిం మత గురువులతో మాట్లాడుతున్న కైతేపల్లి దాస్

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక నారాయణనగర్‌లోని ఎంపీపీ పాఠ శాల నందు విద్యార్థులను చేర్పించేందుకు సహకారం అందిం చాలని ముస్లిం మత గురువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైతెపల్లి దాస్ కోరారు. శుక్రవారం నారాయణరావు నగర్ మసీద్ లో ముస్లిమ్ మత గురువులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పిచండి, మంచి విద్యను అందించి మంచి పౌరులుగా మార్చే ప్రయత్నం ప్రాథమిక దశలో నే మేము చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించే రాయితీలను ప్రతి విద్యార్థి తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ ప్రెసిడెంట్ షరీఫ్, ఉపాధ్యాయులు దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

మన అంగన్‌వాడీ పిలుస్తోంది

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని దేవరపల్లి గ్రామంలో శుక్రవారం మన అంగన్వాడీ పిలుస్తోంది.. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించి, ఎదుగుదలకు అవసరమైన పౌష్టిక ఆహారాన్ని అందించే అంగనవాడి పట్ల ఆకర్షితుల అవ్వాలని తమ పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ సుజాత వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు పి. కే.డి. వి. లక్ష్మి, రత్నకుమారి, అనురాధ, లక్ష్మీ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలంలోని కొర్ని పాడు, భూషణగుళ్ల అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఎం శివ నాగమణి, అరుణ కుమారిలు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడి పిలుస్తుంది ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరములు నిండిన పిల్లలందరినీ ప్రాథమిక పాఠశాలకు పంపిస్తామన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాల నుండి పిల్లలందరినీ అంగన్వాడీలో జాయిన్ చేసుకుంటానమ్నారు. అంగన్వాడీ కేంద్రంలో కాన్వెంట్లకు దీటుగా విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంతో పాటు ఆటలు పాటలతో కూడిన నైపుణ్యాలను అంగన్వాడి పాఠశాలలో నేర్పుతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషా అన్నార.ు శుక్రవారం పమిడిముక్కల మండలంలోని చోరగుడి గ్రామంలో జరిగిన 'అంగన్‌వాడి పిలుస్తుంది రా' కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి, సూపర్వైజర్ మన్నే ఝాన్సీ పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎన్టీఆర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ ఉష, అంగన్వాడి టీచర్లు విజయ నిర్మల, విజయ కుమారి, ముళ్ళపూడి వేల్పూరు అంగన్వాడీలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ ఉష, టీచర్లు రమణ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో...

తోట్లవల్లూరులో...

పమిడిముక్కలలో...

సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేద్దాం

సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి

మంత్రిని సత్కరిస్తున్న సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధిపరచి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టడంతో పాటు ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ సఫలీకతమయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గహ నిర్మాణ శాఖ మంత్రిగా నియమితులైన కొలుసు పార్థసారథిని శుక్రవారం పెనమలూరు మండలం తాడిగడప కామినేని ఆసుపత్రి రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రచార విధివిధానాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి వంటి సమాచార, పౌర సంబంధాల శాఖ పనితీరు ఎంతో కీలకమైందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పరిచి పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివద్ధికి అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయడంలో వినూత్న విధానాలను అవలంభించాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం అమలుచేస్తున్న విధానాలతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భిన్న ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో సఫలమైనప్పుడు, వాటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడు ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టినవారమవుతామని అన్నారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమన్వయపరచుకొని ముందుకు వెళ్లాలని మంత్రి కొలుసు పార్థసారథి సమాచార శాఖ అధికారులకు సూచించారు. మంత్రిని కలిసిన వారిలో సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్, టి.కస్తూరిబాయి, చీఫ్ ఇంజనీర్ ఒ.మధుసూధన్‌రావు, ఆర్ఐఈ సీవీ కష్ణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు బి.పూర్ణచంద్రరావు, ఏడీలు జీవీ ప్రసాద్, ఎం.భాస్కర్ నారాయణ, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ప్రచార సహాయకులు వీవీ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: నియోజకవర్గంలో గత ఐదేళ్ల నుండి ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వీటిని అత్యవసరంగా గుర్తించి పరిష్కరించే దిశగా అధికారులు దృష్టి సారించాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. శుక్రవారం తనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చిన అధికారులతో ఎంఎల్ఏ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో తన దృష్టికి వచ్చిన పలు ప్రజాసమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని అత్యవసరంగా పరిష్కారించాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో కలుషితనీరు సరఫరా అవుతుందని, సమస్యను పరిష్కరించాలని ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని, గతంలో మున్సిపల్ మంచినీటి పైపులైన్లలో కలుషిత డ్రైనేజి నీరు కలవడంతో అనేక మంది ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురయ్యారని, సౌమ్య గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి నిర్లక్ష్యాలు జరగటానికి వీలులేదని, వెంటనే దీనిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పలువురు అధికారులు, రాజకీయ నాయకులు తంగిరాల సౌమ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి బస్‌పాస్‌లు జారీ

ప్రజాశక్తి-తిరువూరు: స్కూల్, కళాశాలల విద్యార్థులకు బస్ పాస్ కౌంటర్లు తిరువూరు, మైలవరం బస్టాండ్లలో ఏర్పాటు చేసినట్లు ఏపీఎస్ఆర్టీసీ తిరువూరు డిపో మేనేజర్ వేణు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఫ్రీ, రాయితీ బస్‌పాస్‌లు శనివారం నుండి ఆయా ఆయా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.

'నాగార్జున' విద్యార్థులకు నంది అవార్డు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ నెల 7వ తేదీ 'అంతర్జాతీయ నృత్య దినోత్సవం' సందర్భంగా హైదరాబాద్ ఆదర్శ కాళానిలయం వారు నిర్వహించిన "భారతీయ శాస్త్రీయ నాట్య నీరాజనం - 2024" ప్రోగ్రామ్‌లో పట్టణంలోని నాగార్జున హై స్కూల్ విద్యార్థులు పాల్గొని "స్వర్ణ నంది అవార్డు" పొందారు. వీరిలో ఏడవ తరగతి విద్యార్థి పి ఆర్ద్ర, ఐదవ తరగతి విద్యార్థి టి ఫలక్ నంద ఎల్ తన్మై రెండవ తరగతి చదువుతున్న గణపతి లు అవార్డు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించింది.

సాంబశివరావుకు సత్కారం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేడిఎల్‌ఓఏ ట్రక్కర్స్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన రక్తదాన శిబిరాలకు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భముగా శుక్రవారం ఇబ్రహీంపట్నం, వీటీపీఎస్‌లో అవార్డు

కారక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి ఉషారాణి చేతుల మీదగా ది కష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ట్రక్కర్స్ ప్రాజెక్ట్ మేనేజర్ వి.వి సాంబశివరావు అవార్డును అందుకున్నారు. గతంలో కూడా రెండు సార్లు సాంబశివరావు కు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. రక్తదానం ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించి వేలాది మందితో రక్తదానం చేపించడంలో సాంబశివరావు తన ప్రత్యేకతను చాటుకున్నారని, వరుసగా మూడో సారి అవార్డు సాధించడం అభినందనీయమని ఉషారాణి కొనియాడారు.

కార్మికులకు బకాయిలు ఇవ్వాలని సిఐటియు వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపల్ కార్మికులకు ఎన్నికల కోడ్ రీత్యా నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే ఎమ్మెల్యే వసంత జోక్యం చేసుకొని సిడిఎంఏ ఆప్కాస్ సీఈవో మరియు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మున్సిపల్ కార్మికులకు రావలసిన జీతభత్యాలను తక్షణమే విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయటం జరిగింది. కొండపల్లి మున్సిపాలిటీలో కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు లేక ఇంటి అద్దెలు చెల్లించలేక, కరెంటు బిల్లులు చెల్లించలేక నిత్యావసర వస్తువులు కూరగాయలు బియ్యం తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వసంత దష్టికి సిఐటియు మున్సిపల్ వర్కర్స్ తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వసంత నూతన ప్రభుత్వం లో మొదట కొన్ని ఇబ్బందులు ఉంటాయని ఓపిక పట్టాలని మీ సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్ నాలుగు నెలల జీతాలు రెండు జతల యూనిఫాం, సబ్బులు, చెప్పులు, ఇతర సేఫ్టీ పరికరాలు కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కొండపల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దేవుళ్ళ, కార్యదర్శి సురేష్, సభ్యులు రమణ లక్ష్మయ్య, అంకాలు, రాజు, మణికంఠ, అర్జున్ రెడ్డి, కష్ణ, కాళిదాసు, తదితరులు పాల్గొన్నారు.

సుజాతకు నివాళి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన జనసేన వీర మహిళ సామల సుజాత శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమె ఎన్డీఏ మహాకూటమి విజయం కోసం పనిచేశారు. విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం హుటాహుటిన కొండపల్లి మున్సిపాలిటీ లోని ఆమె నివాసానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), జనసేన నాయకులు చెరుకుమల్లి సురేష్ తదితరులు సుజాతకు నివాళులర్పించారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకాలు


నందిగామలో...

ప్రజాశక్తి-నందిగామ: సిఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా ఐదు ఫైళ్లపై సంతకాలు చేసిన సందర్భంగా శుక్రవారం కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే సౌమ్య, కూటమి శ్రేణులు, డీఎస్సీ ఆశావహులు పాలాభిషేకం నిర్వహించారు. మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసిన సందర్భంగా నిరుద్యోగులు క్షీరాభిషేకం చేశారు. నిరుద్యోగులు ఐదేళ్ల పాటు తమ విలువైన సమయాన్ని కోల్పోయారని ఎమ్మెల్యే సౌమ్య ఆవేదన వ్యక్తం చేశారు. వారి కష్టాన్ని చూసి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ నెరవేర్చుకున్నామని సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోట వీర బాబు, శాఖమూరు స్వర్ణలత, మనబోతుల శ్రీరామ, కామసాని సత్యవతి, జివి ప్రసాదరావు, ఎపూరి నాగేశ్వరరావు, సత్యం, సతీష్, శ్రీనివాసరావు, రమేష్, హనుమంతురావు పాల్గొన్నారు. **మైలవరం:** గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు లో భాగంగా అధికారం చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ల చిత్రపటాలకు శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతా పోతురాజు, లంక లితీష్, మల్లెల రాధాకృష్ణ, దురు బాలకృష్ణ, బూదేటి రామారావు, పసుపులేటి రేణుక తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీరాం తాతయ్య స్వగృహంలో స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, మహిళలతో కలిసి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అన్నమాట ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు సంతకం చేయడమే అందుకు నిదర్శనమన్నారు. వాటితో పాటు పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన దస్త్రాలపై సంతకాలతో అయిదేళ్ల తన పాలన పేదల సంక్షేమం, యువతరం సాధికారితకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వనున్నారో స్పష్టమైన సంకేతాలిచ్చారన్నారు.

జగ్గయ్యపేటలో...

మైలవరంలో...

లారీ ఇసుక రూ.25 వేలు

ప్రజాశక్తి-గన్నవరం : ఇసుక కొరత వల్ల భవన నిర్మాణాలు ఆగాయి. కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం ఇసుక రేట్లు విపరీతంగా పెంచింది. ఎన్నికల పేరుతో ఇసుక తవ్వకాలు నిలిపివేశారు. బ్లాక్‌లో ఇసుక వస్తున్న రేటు విపరీతంగా ఉండటంతో సామాన్యులు కొనడం లేదు. దీంతో ఇసుక లేకపోవడంతో భవన పనులు ఆపారు. గోదావరి నుండి లారీల్లో బ్లాక్లో తీసుకొస్తున్నా రేటు వింటే షాక్ అవుతారు. మొన్నటి వరకు టెన్ టైర్ల లారీ రూ.12 వేలు ఉండేది. ఇప్పుడు లారీ రూ.35 నుండి రూ. 40వేలకు చేరింది. అదేమంటే గోదావరి వద్ద బ్లాక్ లో తీసుకొస్తున్నట్లు లారీ డ్రైవర్లు చెబుతున్నారు. కృష్ణానదిలో ఇసుక రీచ్ తెరిస్తే చాలా తక్కువ ధరకు ఇసుక వస్తుంది. భవన నిర్మాణాలు వేగంగా సాగుతాయి. టిడిపి హయాంలో ట్రాక్టర్ రూ. 2 వేలకు వచ్చేంది. వైసీపీ ప్రభుత్వంలో రూ.8వేలకు చేరింది. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చింది. రేట్లు ఎప్పుడు తగ్గుతాయి చూడాలి. భవన యజమానులు పనులు ఆపేసి ఇసుక వచ్చిన తర్వాత చేద్దామని అనుకుంటున్నారు. గన్నవరం పట్టణంలో 200భవనాలు, 30 అపార్ట్మెంట్లు నిర్మాణం జరుగుతుంది. కూలీలకు చేతినిండా పనులుదొరికాయి. అయితే ఇసుక లేకపోవడంతో పనులు ఆపేశారు. దీంతో కూలీలు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తే ఇసుక రీచ్లు తెరిచారు. ఎన్నికల పేరుతో వాటిని మూసేయడంతో కూలీల జీవన ప్రమాణాలు దెబ్బతింటు న్నాయని ఆ సంఘం నాయకులు చెబుతున్నారు. ఇసుక రీచ్లు తెరిపించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి

మరియదాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి

ఇసుక రీచ్లు తెరిపించి భవన నిర్మాణాలు సాగేలా చేయడానికి ప్రభుత్వం తక్షణం రంగంలో ని దిగాలని కోరుతున్నాం. మండలంలోని వేలాది మంది భవన నిర్మాణ రంగంలో పనులు చేస్తున్నారు. భవన నిర్మాణాలు ఆగితే కార్మికులకు పనులు లేకుండా పోతాయి. దీంతో వారంతా - జీవనం సాగక ఇబ్బందులు పడతారు. ప్రభుత్వ వెంటనే ఇసుక అందుబాటులోకి తీసుకురావాలి.

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉయ్యూరు నగర పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సమస్యలు న్యాయమైన కోర్కెలు అని తెలిపారు. ప్రధానంగా హెల్త్ అలివెన్సు ఒక నెల రూ.6000 పెండింగ్లో ఉందని అన్నారు. సంక్రాంతి పండుగ బోనస్ రూ 1000 పెండింగ్లో ఉందని, వెంటనే పెండింగ్లో ఉన్న బోనస్, హెల్త్ అలివెన్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉయ్యూరు నగర్ పంచాయతీ కమిషనర్ పి. వెంకటేశ్వరరావుకి మున్సిపల్ కార్మికులు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తీసుకు వచ్చిన సమస్యలను అధికారుల దష్టికి తీసుకువెళ్లి సమస్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు వి. చింతయ్య, శేఖర్, బాపూజీ , కనకరాజు, వెంకట నాగలక్ష్మీ, వీరమ్మ, దుర్గమ్మ, పాపారావు,హరికష్ణ, నాగేంద్ర పాల్గొన్నారు.

కెటిఆర్ మహిళా కళాశాల సెక్రటరీగా నిర్మల

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక కెటిఆర్ మహిళా కళాశాల పాలకవర్గ సెక్రటరీ, కరెస్పాండెంట్‌గా పర్వతనేని నిర్మల ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎం.సుష్మ తెలిపారు. శు క్రవారం స్థానిక కెటిఆర్ మహిళా కళాశాలలో పాలక వర్గ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమా వేశంలో పాలకవర్గ సెక్రటరీ, కరెస్పాండెంట్‌గా ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుష్మ తెలిపారు. ఆమె నియా మకం పట్ల కళాశాల పాలకవర్గం, సిబ్బంది అభినందలు తెలిపారు.

నేడు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : ఈ నెల 15న గన్నవరం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్తామని అన్నారు. విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు కష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారన్నారు.రిటైర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఇరిగేషన్ రంగానికి పునరుత్తేజం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కోడూరు : ఇరిగేషన్ రంగానికి పునరుత్తేజం అందిస్తామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం బుద్ధప్రసాద్, యువనాయకులు మండలి వెంకట్రామ్, ఇరిగేషన్ అధికారులు, రైతులతో కలిసి వీ.కొత్తపాలెం, దింటిమెరక, బసవవానిపాలెం, హంసలదీవి, నరసింహాపురం గ్రామాల్లో పర్యటించి సాగునీటి ప్రధాన పంట కాలువలు, డ్రైనేజీల ప్రస్తుత పరిస్థితి పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ డీఈఈ రావెళ్ళ రవికిరణ్, డ్రైనేజీ శాఖ డీఈఈ పి.వెంకటేశ్వరరావు, ఏఈలు, రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థలను క్రమబద్ధీకరించి రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఔట్ ఫాల్ స్లూయీజుల నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గ రైతుల అవసరాలు సీఎం దష్టిలోకి తీసుకొని వెళ్లి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈస్ట్ మెన్ కెనాల్ పనులు, లింగన్నకోడు వంతెన నిర్మాణం పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలి వెంకట్రాం, బందె శ్రీనివాసరావు, మర్రి గంగయ్య, ఉల్లి శేషగిరి పెద్ద సంఖ్యలో జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో ఒప్పందం

ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రూ.5.38 కోట్లతో గుల్లలమోద, ఎదురు మొండి గ్రామాలలో మత్స్యకారుల అభివృద్ధికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కృష్ణాజిల్లా మధ్య పరస్పర అంగీకార అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. శుక్రవారం కలెక్టరే ట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరస్పర అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగాయలంక మండలంలోని గుల్లల మోద, ఎదురుమొండి గ్రామాల మత్స్యకార సమాజ శ్రేయస్సు కోసం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.5.38 కోట్లను వెచ్చించడం సంతోషకరమైన విషయంగా పేర్కొన్నారు. లోతైన సముద్రంలో ఫిషింగ్ కోసం బోట్లు ఏర్పాటు, చేపల రవాణ వాహనం కొనుగోలు, మత్స్యకారులు వలలను మరమ్మతులు చేసుకునేందుకు భవన నిర్మాణం, సోలార్ పద్ధతిలో చేపలను ఎండబెట్టుకునేందుకు ప్లాట్ఫారం నిర్మాణం, నీటి నిల్వ ట్యాంక్ నిర్మాణం, విద్యుత్ సదుపాయం, ఆరోగ్య సంరక్షణ తాగు నీటి సౌకర్యాల కల్పన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అధునాతన పరికరాలు సమకూర్చటం వంటి వాటి కోసం ఈ నిధుల మొత్తాన్ని వెచ్చించటం జరుగుతుందన్నారు. జిల్లా అభివద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్న పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ మానికొండ ప్రభాకర్, మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారిణి వి శివ సాామ్రాజ్యం

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు : వెనిగండ్ల

సమావేశంలో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడివాడ : పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు, సిబ్బంది శక్తివంచన లేకుండా పనిచేసి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్ అధికారులు, 36 వార్డుల పరిధిలోని సచివాలయ ఇమ్యూనిటీ కార్యదర్శులతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి, డ్రైనేజీ, సమస్యలకు గల కారణాలను సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవా లన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలతో నిర్మించిన అమత్ స్కీం పనులు కూడా గత ప్రభుత్వం సక్రమంగా చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. అమత్ ద్వారా వేసిన కొత్త ట్యాప్‌లకు, పాత పైప్ లైన్ల నుండి కనెక్షన్లు ఇవ్వడం వలన తాగునీటి సమస్య తగ్గకపోగా మరింత పెరిగిందన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సుబ్రమణ్యం, అసిస్టెంట్ కమిషనర్ కష్ణారావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే విజయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ జన సేన బీజేపీ కూటమి ఘనవిజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన వైవి రాజేంద్రప్రసాద్‌ని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి కుమారుడు చరణ్ శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పీపుల్స్ వాయిస్ సభ్యులు కూడా రాజేంద్ర ప్రసాద్ ని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ జనసేనా బీజేపీ నాయకులు కార్యకర్తల సమిష్టి కషితోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సాధికార కన్వీనర్ శ్రీనివాస్, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీసెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, నాయకులు కార్తీక్, ఓంకార్, శీలం రాజా, పరసా శివరామకష్ణ పాల్గొన్నారు.

రాజేంద్రప్రసాద్‌ను కలిసి అభినందిస్తున్న దృశ్యం

టిడిపి వైపు ఏటిపట్టు నేతల చూపు?

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఏటుపట్టు గ్రామాలకు చెందిన కొంతమంది వైసీపీ నేతలు టీడీపీ,జనసేన, బీజేపీ వైపు చూస్తున్నారు. వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితం కావడంతో నందిగామ, జగ్గయ్యపేట టిడిపి ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకునే వైసిపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా మంది నాయకులు టిడిపి నేతలతో టచ్ లో ఉన్నట్లు సమాచారం. మరోపక్క టీడీపీ లో చేరడానికి దారులు మూసుకుపోయిన కొందరు నేతలు బీజేపీ లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. గతంలో జరిగిన పరిణామాలను దష్టిలో పెట్టుకొని టీడీపీ వారు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో సొంత పార్టీ నేతలనే దూరం పెట్టడంతో తాము టీడీపీ అనధికారికంగా సపోర్ట్ చేశామంటున్న ముఖ్య నేతలు, సెకండ్ క్యాడర్ వైసిపి నాయకులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే చాలామంది నేతలు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సౌమ్య కు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఎన్నికల్లో తాము మీకే మద్దతు ఇచ్చామంటూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. టీడీపీ అధిష్టానం ఈ విషయాలపై ఎలా వ్యవహరించబోతుంది.ఇప్పటికే టీడీపీలో కష్టపడి పనిచేసిన వారికే ప్రాధాన్యత ఇస్తామని ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సౌమ్య చెబుతున్నట్లు సమాచారం.

క్వారీ గుంతలో మృతదేహం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ సమీపంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. సుమారు 70 సంవత్సరాల

వయసు గల గుర్తు తెలియని మగ మనిషి అడవిరావులపాడు గ్రామం శివారు గల కొనాయిపాలెం – లింగాలపాడు గ్రామం రోడ్డు పక్కన గల క్వారీ గోతులో పడి చనిపోయాడు. వ్యక్తి వివరాలు తెలియరాలేదు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజధానిలో అదనంగా కార్మికులను నియమించాలి

సిఐటియు రాజధాని నాయకులు రవి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులను అదనంగా నియమించాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి శుక్రవారం తుళ్లూరులో ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో 400కు పైగా పారిశుధ్యకార్మికులు రాజధాని గ్రామాలలో పారిశుధ్య విధులు నిర్వహిస్తే, వైసీపీ ప్రభుత్వంలో కార్మికులపై వేధింపులు తట్టుకోలేక సగానికి సగం మంది కార్మికులు పని మానేసి వేరే పనులకు వెళుతున్నారని అన్నారు. తుళ్లూరు మండలంలోని గ్రామాలలో 160 మంది పారిశుధ్య కార్మికులు మాత్రమే నేడు విధుల్లో ఉన్నారని వీరిపై పని భారం పెరిగి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 160 మంది పారిశుధ్య కార్మికులు కూడా ఎక్కువయ్యారు. ఇంకా కొంతమంది కార్మికులను తొలగిస్తామంటూ ఇప్పటివరకు సిఆర్‌డిఏ అధికారులు చెబుతూ వచ్చారని అన్నారు. కార్మికులు తగ్గటం, ఉన్న కార్మికులను కూడా సూపర్వైజర్లు తమ ఇష్టానుసారంగా పనిష్మెంట్‌ల పేరుతో దూర గ్రామాలకు పంపించడంతో గ్రామాలలో పారిశుధ్య విధులకు ఆటంకం ఏర్పడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వం రాజధాని గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇచ్చిందని, తర్వాత వచ్చిన ప్రభుత్వం రాజధానిలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. ఒక దశలో కార్మికులందరినీ తొలగించేందుకు కూడా ప్రయత్నాలు చేసిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గతంలో వలె గ్రామాలలో పారిశుధ్యానికి ప్రాధాన్యతనిస్తూ, తగ్గిపోయిన కార్మికుల స్థానంలో అదనంగా కార్మికులను నియమించాలని, గ్రామాల్లో పారిశుధ్యం కు ఆటంకం కలగకుండా చూడాలని, ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల పై పడుతున్న పనిభారాన్ని తగ్గించాలని రవి కోరారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని ఏ గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులను ఆ గ్రామాల్లో నే పని చేయించేలా సిఆర్‌డిఏ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎం రవి ప్రభుత్వాన్ని కోరారు.

పర్సా సత్యనారాయణకు నివాళి

పర్సా సత్యనారాయణకు నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక రాణిగారితోటలోని సుందరయ్య గ్రంథాలయం సెంటర్‌లో సిఐటియు రాష్ట్ర అగ్రనాయకులు పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాలు సిఐటియు తూర్పు సిటీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... కార్మికోద్యమాన్ని మరింత సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లడమే పర్సా సత్యనారాయణకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పర్సా సత్యనారాయణ జీవితం కార్మికోద్యమానికి త్యాగం చేసిన మహోన్నత నాయకులని కొనియాడారు. కార్మికోద్యమంలో అనేక ఆటుపోట్లు, నిర్బంధాలు, చివరకు ప్రాణాలకు సైతం వెరవకుండా రాష్ట్రంలో సిఐటియు కార్మికోద్యమాన్ని నిర్మించడంలో ముఖ్యభూమిక పోషించారని తెలిపారు.ఆయన సాధారణమైన పేద బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి అతి తక్కువ విద్యను అభ్యసించినా, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడంలో, వాటిపై నిరంతరం పోరాడటంలో పర్సా ముందుండేవాడని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై సమర్థవంతంగా పోరాడిన యోధుడని అన్నారు. పర్సా జీవితం కడవరకు కార్మికులు, కర్షకులు,ప్రజల కోసమే తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. పర్సా జీవితం నేటి తరానికి ఆదర్శం అని కొనియాడారు. సిఐటియు నాయకులు చంద్రశేఖర్ పర్సా పోరాట పటిమను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి గురుమూర్తి, ఈశ్వర్‌రెడ్డి, బి రూబెన్, మోహన్‌రావు, ఆదాము, వీదయ్య, కోటేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంబరాలు

ప్రజాశక్తి-నందిగామ: భూ హక్కు చట్టాన్ని రద్దు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు తెలుపుతూ నందిగామ కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయవాదులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నండ్రు విద్యాసాగర్, న్యాయవాదులు కాట్ర సత్యన్నారాయణ, మన్నెం నారాయణ, బొందలపాటి రామకృష్ణ, షేక్ కరీముల్లా, భాస్కర్‌రావు, కొనకంచి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకై చేసిన సుధీర్ఘ న్యాయ పోరాటంను పరిగణలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన సందర్భంగా వారికి కతజ్ఞతలు, అభినందనలు తెలియజేయజేస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంనకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కంటక చట్టంను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దామాల సంతోష్, మెట్టెల ఆంజనేయులు, బి వెంకట్రామయ్య అన్నెపాగ కాంతారావు, వై ధనుంజయ, రాయపూడి శ్రీనివాసరావు, మార్కాపూడి నాగేశ్వరావు, ఏం కష్ణయ్య, గోనెల వెంకటేశ్వర్లు, బిక్షమయ్య తదితరుల న్యాయవాదులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో జైలు, జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ: యజమానికి తెలియకుండా డబ్బులు కాజేసిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా విధించిన సంఘటనఅజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నిందితుడు మొగల్రాజపురంకు చెందిన పరసారవీంద్రనాథ్ పై నేరం ఋజువైనందున ఈ నెల 14న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి సి.హెచ్.రమణారెడ్డి నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష రూ. 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన రిటైర్డ్ అధికారి వద్ద మొగల్రాజపురంకు చెందిన పరసా రవీంద్రనాథ్ కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సదరు రిటైర్డ్ అధికారి భార్య చనిపోయిన సమయంలో డ్రైవర్ పై నమ్మకంతో తన ఫోన్ , ఫోన్ పే డీటెయిల్స్ ఇచ్చి అవసరమైన చోట ఉపయోగించమని చెప్పాడు. ఆ క్రమంలో కొద్దిరోజుల తరువాత సదరు డ్రైవర్ తన సొంత అవసరాల నిమిత్తం సదరు యజమానికి తెలియకుండా పలుమార్లు రూ. 50 వేల వరకు ఫోన్ పే ఉపయోగించి ఇతరులకు పంపి వాడుకున్నాడు. ఫిర్యాది అయిన రిటైర్డ్ అధికారి తనను మోసం చేసి డబ్బులు వాడుకున్న డ్రైవర్ పై తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై అజిత్ సింగ్ నగర్ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు విచారణలో భాగంగా అప్పటి అజిత్ సింగ్ నగర్ ఎస్.ఐ. దుర్గాదేవి 2021 నవంబర్ 25న అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ అనతరం, నిందితుడిపై నేరం ఋజువైనందున ఈ నెల .14న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి శ్రీ సి.హెచ్.రమణారెడ్డి గారు. నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష రూ. 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కష్ణ కిషోర్ గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ , అప్పటి అజిత్ సింగ్ నగర్ ఎస్.ఐ. దుర్గాదేవి , సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 07 మంది సాక్షులను విచారించారు.

రైతుబజారు ఇఓ బదిలీకి ప్రయత్నాలు..!

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ రైతు బజార్ ఇఓను మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇక్కడ దీర్ఘకాలికంగా పని చేసి ప్రస్తుతం కంచికచర్ల రైతు బజార్ ఇఓగా పని చేస్తున్న అధికారి ప్రస్తుత శాసనసభ సభ్యురాలి వద్ద కీలకంగా పని చేసే వారిపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. నందిగామలో రైతు బజార్ ఏర్పడిన నాటినుంచి సుధీర్ఘ కాలంగా ఇక్కడే తిష్ట వేసి, రైతు బజార్ ను మంచి ఆదాయవనరుగా మార్చుకున్న ఈ అధికారి గతంలో అవకతవకలకు పాల్పడి సస్పెండ్ అయ్యారు. అనంతరం తిరిగి నందిగామ రైతు బజార్ నుంచి విజయవాడ పరిసర ప్రాంతాల్లో రైతు బజార్ కు ఇఓగా పని చేస్తూ కొద్ది రోజుల్లోనే నందిగామ రైతు బజార్ ఇఓగా వచ్చారు. వచ్చిందే తడవుగా నందిగామ రైతు బజార్ కు కూరగాయలు పండించి తేల్చే రైతులపై తన తడాఖా చూపించడం మొదలు పెట్టారు. అలాగే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరించే ఈయన వైయస్సార్ సిపి అధికారంలో ఉండగా టమోటా, పచ్చిమిర్చి, బంగాళదుంప ఇతర కూరగాయలపై భారీగానే కమీషన్లు దండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇక్కడ నుంచి ఇఓగా బదిలి కాగానే ఇక్కడికి వచ్చిన ఇఓను అనేక రకాలుగా ఇబ్బందులు పాలు చేసినట్లు తెలుస్తోంది. కనీసం నెల రోజుల పాటు సెల్ ఫోన్ సీమ్ ఇవ్వకుండా తానే నందిగామ ఇఓ అనే రేంజిలో ధరల పట్టికను పెట్టేవారు. అలాగే కంచికచర్ల రైతు బజార్ లో పనిచేస్తూ అక్కడ రైతు బజార్ కు నందిగామ రైతు బజార్ కు సంబంధం లేని ప్రాంతల నుంచి దళారులు తీసుకుని వచ్చే కూరగాయలను నందిగామ రైతు బజార్ కు పంపి ఇక్కడ పనిచేసే ఇఓను ఇబ్బందులు పాలు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే నందిగామ రైతు బజార్ లో టమోటా సప్లయ్ చేసే ఒక ప్రైవేటు వ్యక్తితో సుధీర్ఘ కాలం మీలాఖాత్ అయి భారీగా కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే డ్వాక్రా మహిళలకు సంబంధించిన షాపులలో ప్రైవేటు వ్యక్తులకు అనుమతి ఇచ్చి భారీగానే అవకతవకలకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయానే ఆరోపణలు ఉన్నాయి. ఉల్లి ప్రైవేటు వ్యాపారులతో రేట్లు పెరిగినప్పుడు నాసిరకం ఉల్లి అమ్మకాలు జోరుగా చేయించినట్లు సమాచారం. తాజాగా తాను ఇఓగా పని చేస్తున్న సమయంలో హై బ్రీడ్ భీర విజయవాడ నుంచి నందిగామ రైతు బజార్‌లో కమీషన్‌కు వేసే వ్యక్తికి నేడు రైతు బజార్‌లో శ్వాశత కౌంటర్ ఇప్పించేందుకు పైఅధికారుల వద్ద లాలుచీ నడుపుతున్నట్లు సమాచారం.

టిడిపి, జనసేన ఫ్లెక్సీలు ధ్వంసం

పలువురు వైసిపి నేతలపై కేసు నమోదు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలో టిడిపి, జనసేన ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన సంఘటనపై రగడ చోటుచేసుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేయటంతో రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు పలు కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు స్థానిక నెహ్రూ సెంటర్, గొట్టుముక్కల రోడ్, ఇందిరాకాలనీ తదితర చోట్ల ఫ్లెక్సీలను ధ్వంసం చేశారు. నెహ్రూ సెంటర్‌లో జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన 50 అడుగుల భారీ ఫ్లెక్సీని చించివేశారు. శుక్రవారం రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు కోగంటి బాబు, వేమా కిషోర్, తోట ఓంకార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న దేవిరెడ్డి నరేంద్రతో పాటు, అతనికి సహకరించారనే అనుమానంతో వైసిపి నాయకులు వేమా సురేష్‌బాబుతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేగంగా రహదారి పనులు పూర్తి చేయాలి

ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులతో పాటు అవనిగడ్డ-కోడూరు రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆర్అండ్బి అధికారులకు సూచించారు. బుద్ధ ప్రసాద్ తన కార్యాలయం వద్ద రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితిపై జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రారంభించిన అవనిగడ్డ కోడూరు రహదారి నిర్మాణ పనులు ఎన్నికల తర్వాత ఎందుకు నిలిచిపోయాయని ఆ శాఖ అధికారులను ప్రశ్నించారు. కోడూరు రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారని, ప్రజల రక్షణ దృష్ట్యా ఆ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కోడూరు రోడ్డుపై వాహనాలు వెళ్తుంటే దుమ్ము లేచి రోడ్డు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది అన్నారు. దుమ్ములేకుండా ప్రతిరోజు రోడ్డుపై వాటర్ రింగు చేయించాలన్నారు. అదేవిధంగా నాగాయలంక మండలంలోని టీ కొత్తపాలెం గుల్లలమోద రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభించాలని,అవనిగడ్డ నుండి అశ్వరావు పాలెం రోడ్డు మరమ్మత్తులు చేయించాలని సూచించారు. ఆర్ అండ్ బి డిఈఈ వరలక్ష్మి మాట్లాడుతూ వారం రోజులలో అవనిగడ్డ-కోడూరు రహదారి పనులు పున ప్రారంభిస్తామని, టీ కొత్తపాలెం గుల్లల మోద రోడ్డు నిర్మాణం కూడా టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అవనిగడ్డ మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామానికి రూ నలభై లక్షల రూపాయలతో మరమ్మతులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఏఈలు పాల్గొన్నారు.



మంత్రి పార్థసారథికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

మంత్రి పార్థసారధికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గన్నవరం : మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థ సారధిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గన్నవరం ప్రముఖ న్యాయవాది కలపాల వెంకట రమణ, మాజీ ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బాసవరావు, లాయర్ నల్లమోతు రమేష్, టీడీపీ నాయకులు నిడమర్తి బుజ్జారావు సుధాకర్ మంత్రి సారధి నివాసంలో ఆయన్ని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

నామినేటెడ్ పదవులకు రాజీనామాలు

ప్రజాశక్తి-కంకిపాడు : వైసీపీ దారుణ పరాజయం చవిచూసిన నేపథ్యంలో కంకిపాడు మండలంలో నామినేటేడ్ పదవుల్లో ఉన్న పలువురు రాజీనామా చేశారు. పెనమలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్ పర్సన్ నేనావతు చిన్ని, వైస్ చైర్మన్ మాదు వసంతరావు తో పాటు డైరెక్టర్లు రాజీనామా చేశారు. అలాగే కంకిపాడు పిఏసిఎస్ చైర్ పర్సన్ జంపాన పద్మావతితో పాటు, కంకిపాడు కెడిసిసి బ్యాంక్ పరిధిలోని పిఏసిఎస్ పాలకవర్గం సభ్యులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అలాగే కంకిపాడు లోని సామాజిక వైద్యశాల, వ్యవసాయ సలహా మండలి పాలకవర్గం సభ్యులు త్వరలో తమ పదవులకు రాజీనామాలు చేయనున్నారు. మార్కెట్ యార్డు నూతన కమిటీ కొలువుతీరి సరిగ్గా 11 నెలలు అవుతుంది. మరో 13 నెలలు సమయం ఉన్నా ప్రభుత్వం మార్పుతో రాజీనామాలు చేయాలసిన పరిస్థితి ఏర్పడింది. అలాగే కోలవెన్ను, మంతెన, గొడవర్రు, పునాదిపాడు పిఏసిస్ పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించి మూడు నెలలు అవుతుంది. ఈలోపే రాజీనామాలు చేయాల్సి వచ్చింది. కంకిపాడులో వరుసగా నామినేటెడ్ పదవుల రాజీనా మాలతో ఖాళీ అవడం వల్ల కూటమి నేతలు ఆ పదవు లను పొందెందుకు ప్రభుత్వ పెద్దలను కలుస్తున్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పెద్ద అల్లుడు పిన్నమనేని ప్రతాప్ పుట్టినరోజు వేడుకలు స్థానిక లింగవరం రోడ్డులోని కాజ సీతామహలక్ష్మమ్మ మెమోరియల్ వృద్ధుల వసతి గృహంలో నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం అందజేశారు. శివాజీ యూత్ సభ్యులు అడపా రాఘవేంద్ర, మహేష్, సజ్జా సునీల్, డిజె స్వామి పాల్గొన్నారు.

పొలం పనులు అడ్డుకోవడం తగదు : సింహాద్రి

సమావేశంలో మాట్లాడుతున్న సింహాద్రి రమేష్ బాబు, వైసిపి నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వేసవికాలంలో రైతులు తమ పొలంలో మెరకను తొలగించుకోవడం ఆనవాయితీగా వచ్చే కార్యక్రమం అని అయితే రెవెన్యూ అధికారులు పర్మిషన్ ఇచ్చినప్పటికీ పోలీసులు మేరక పనులు చేయించుకోని వ్వకుండా అడ్డుకోవడం సరైన చర్య కాదని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ రైతు విభాగం జిల్లా నాయకులు బందలాయి చెరువు గ్రామానికి చెందిన సామర్ల రామచంద్రరావు(రాముడు) తన పొలంలో మెరక తీయించి మరో పల్లపు పొలంలో తరలిస్తుండగా పోలీసులు అడ్డుకొని ఆ పనులు ఆపించడం తగదని అన్నారు. తాము అధికారంలో ఉండగా కలెక్టర్తో మాట్లాడి ఇటువంటి పొలం పనులను అడ్డుకోవద్దని చెప్పడంతో ఆయన ఆదేశాల మేరకు ఎక్కడ అడ్డుకోలేదని అన్నారు.ఈ నూతన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీఆర్వో పర్మిషన్ ఉన్నప్పటికీ పోలీసులు అడ్డుకోవడం పట్ల అభ్యంతర వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని నియోజకవర్గ అభివద్ధికి ఉపయోగించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సంఘం నాయకులు సామర్ల రాముడు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గాజుల జయగోపాల్, మండల యూత్ నాయకులు చింతలపూడి బాలు పాల్గొన్నారు

సాయం అందజేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పాస్టర్ యూనియన్కు టిఎస్ఆర్ గ్రూపు చైర్మన్, తిరుపతి శ్రీనివాసరావు రూ.1,05,000 చెక్కును శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాక్యపదేశకులకు ఎటువంటి సమస్య వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రతి మండలంలో కూడా పాస్టర్స్కు కమ్యూనిటీ భవన నిర్మించేందుకు ప్రస్తుత పాలకులతో మాట్లాడి వచ్చే విధంగా కషి చేస్తానని తిరుపతి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఇటీవల గాయపడిన పాస్టర్ క్రీస్తు దాసుకు పది వేలరూపాయలు, మరో పాస్టర్ సంసోనుకు పది వేల రూపాయలను వారికి ముందుల నిమిత్తం శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుని మండల పాస్టర్స్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి కోట కరుణ కుమార్, కోట ప్రసాద్ పాస్టర్ లాబాన్, పాస్టర్ స్టీఫెన్ బాబు, జి సంతోష్ రావు, బడే రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : వీరవల్లీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు అధ్యక్షతన గ్రామ ప్రభుత్వ శాఖలు, ఉద్యోగుల గ్రామ అభివద్ధి కమిటీ సభ్యుల సమన్వయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయం సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, డాక్టర్స్, స్కూల్ టీచర్లు, ఆశ వర్కర్స్ , అంగన్వాడి టీచర్స్ , డ్వాక్రా, ఫీల్డ్ అసిస్టెంట్లు తో పాటు పలు విభాగాల ఉద్యోగులు, సిబ్బంది హాజరైయ్యారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామాల అభివద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ మద్దతుతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించిందన్నారు. కూటమి ప్రభుత్వాని అభివద్ధి, సంక్షేమ పథకాలు అనేవి రెండు కళ్ళు లాంటి ఏటువంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి ఇంటికి అందించాలన్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన పనులు, పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింక్ అజయ్, ఎంపీటీసీ అమతవల్లి సూర్యనారాయణ, గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు గుండపనేని ఉమా వరప్రసాద్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు లంక సురేంద్ర మోహన్ బేనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో రైతులకు మేలు

ప్రజాశక్తి-గన్నవరం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేస్తూ రెండవ సంతకం పెట్టిన సందర్భంగా ఆయనకు రాష్ట్ర టిడిపి నేత, సాగునీటివినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతలు, రైతులు గ్రామంలో గత ప్రభుత్వంలో వేసినటువంటి జగనన్న భూహక్కు సర్వే రాళ్లను పెకలించి వేశారు. శుక్రవారం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పామ్ ఆయిల్ గింజలతో అభిషేకం చేసిన అనంతరం జగనన్న భూ హక్కు చట్టం క్రింద ఇచ్చిన పాసు పుస్తకాల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్డీఎ ప్రభుత్వంలో గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి బొమ్మతో ఇచ్చిన పాసు పుస్తకాలు అన్ని రద్దుచేసి, సమగ్ర రీ సర్వే చేసి ఫెయిర్ అడంగల్ 1బి ని పునరుద్ధరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లోగోతో మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరు సాయి కళ్యాణి, మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి,ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ తెలుగు మహిళ అధ్యక్షురాలు దోనవల్లి నాగ శిరోమణి, రైతు ప్రముఖులు తుమ్మల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఇచ్చిన మాట ప్రకారం16,347 టీచర్ పోస్టులతో డిఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గూడూరు మండల టిడిపి నాయకులు గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పాలాభిషేకం చేసి , స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ఎ బేగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే డీఎస్సీ, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, స్కిల్ సైన్సెస్ (విద్యార్థుల నైపుణ్యం) సామాజిక పెన్షన్లు రూ.3000 నుండి రూ.4000కి పెంపు దరస్త్రాలపై సంతకాలు చేసి హామీలు నిలబెట్టుకున్నారన్నారు. బూత్ కమిటీ కన్వీనర్లు బచ్చుల శ్రీనివాసరావు,బేతల స్వామి, లుక్కా మహేష్,యర ప్రసాద్, మెరుగుమల రాము, గొరిపత్తి బుచ్చిరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి వద్ధులు వికలాంగులు మహిళలతో పాటు పలు సామాజిక పెన్షన్లను 3000 నుండి 4 వేలకు పెంచినందుకు వర్షం వ్యక్తం చేస్తూ వద్ధులు వితంతువులు వికలాంగులతో కలసి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. శుక్రవారం అవనిగడ్డలోని రాజీవ్ సెంటర్లో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రాం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బచ్చు రఘునాథ్, బం డే రాఘవ, జనసేన నాయకులు గుడివాక శేషబాబు, గరికపాటి సుబ్రహ్మణ్యం, మెగావత్ గోపి లుక్క పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు ముఖ్యమైన ఫైళ్లపై సంతకాలు చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు భద్రత, భరోసా కల్పించారని గన్నవరం వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్ ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం పాత్రికేయులతో మట్లాడారు. ముఖ్యమంత్రి తొలి ఐదు సంతకాలతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, రైతులకు, వద్ధులు, వితంతువులు, వికలాంగులకు, నిరుపేదలకు భద్రత, భరోసా కల్పించారన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు దాదాపు 16,347 టీచర్ల పోస్టుల భర్తీకై డిఎస్సీని నిర్వహించే ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల ఆస్తులకు అభద్రతను కల్పించే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి రెండో సంతకాన్ని చేశారన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలకు వారి ఆస్తులపై పూర్తి భద్రత, భరోసా కల్పించడం జరిగిందన్నారు. గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని మాట్లాడుతూ నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను పునరుద్దరిస్తూ ముఖ్యమంత్రి నాలుగో సంతకం చేయడం హర్షణీయమన్నారు.కార్మికులకు, పేదలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.



మచిలీపట్నంలో...

అవనిగడ్డలో...

దుర్గమ్మను దర్శించుకున్న పలువురు మంత్రులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మను పలువురు మంత్రులు శుక్రవారం దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, ఎస్.సవిత ఆలయానికి

విచ్చేయడంతో వీరికి ఆలయ ఇఒ కె.ఎన్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మంత్రికి సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు

అచ్చెనాయుడుని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ. శేషగిరిరావు, అసోసియేషన్ సలహాదారులు మమ్ముల తిరుపతిరావు, రెడ్డి, శంకర్‌లు శుక్రవారం కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

తాతయ్యకు అభినందనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,

జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్యకు పెద్దవరం క్రక్స్ బయోటెక్ కంపెనీకి చెందిన ఎండి రవిచంద్ర, వాసిరెడ్డి ప్రసాద్, వీఆర్‌ఓల సంఘం అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, చావా సతీష్ తదితరులు పాల్గొని పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. జగ్గయ్యపేట పట్టణంలో తాతయ్య నివాసంలో తాతయ్యని మెప్మా సిబ్బంది, టీఎంసీలు, సిఓలు, ఆర్‌పిలు మర్యాదపూర్వకంగా కలిసి నోటుబుక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-తిరువూరు: వ్యవసాయ అధికారి తిరువూరు మండల కార్యాలయంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి మండల వ్యవసాయ అధికారిణి పి.పద్మ భూసార పరీక్ష నమూనా సేకరణలపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్ష వల్ల కలిగే ప్రయోజనాలు, మట్టి నమూనా శాంపిల్ సేకరించు విధానాన్ని ఆమె తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను మండలంలో ఖరీఫ్ లో 600, రబీలో 250 మట్టి నమూనాలు సేకరించామన్నారు. కాబట్టి రైతులు ఈ ఆ వకాశాన్ని వినియోగించుకుని మీయొక్క పొలంలో శాంపిల్ తీయించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అటువం టి రైతులు అర్ బీకె సిబ్బందిని సంప్రదించాలన్నారు. అర్ బికె సిబ్బంది సేకరించిన నమూనాలను భూసార పరీక్షా కేంద్రం పంపుతామని అన్నారు. పరీక్ష చేసిన తరువాత వచ్చే ఫలితాలను బట్టి ఎరువుల మోతాదు ఎంత వాడాలనేది సిఫారసు చేస్తామని ఆమె పేర్కొన్నా రు. ఆమేరకు ఎరువులు వాడడం ద్వారా అధిక ఎరువు ల వినియోగాన్ని తగ్గించవచ్చుని, రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాక నేల మరియు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని చెప్పారు.

కల్వర్టు పనులను త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లోని రాఘవ రెడ్డి రోడ్డు కల్వర్టు పాడైపోయింది. ఈ నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రజా సమస్యల పరిష్కారానికి డివిజన్‌లో శుక్రవారం పర్యటించి సమస్యను తెలుసుకున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారులకి తెలయపర్చగా కొత్తగా కల్వర్ధ నిర్మాణ పనులు శుక్రవారం మెదలు పెట్టిన నేపథ్యంలో జరుగుతున్న పనులను కార్పొరేటర్ బోయి సత్యబాబు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. మరియు మంచి నీరు సరఫరా సరిగా రావడం లేదని ప్రజల ఇబ్బందులను విఎంసి మంచినీటి విభాగంకు చెందిన సర్కిల్-1 ఇఇ, డిఇ., ఎఇ అధికారులు తెలియజేసినట్లు కార్పోరేటర్ బోయి సత్యబాబు వివరించారు. ఈ నేపథ్యంలో ఎఇ

కల్వర్టు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

రాజేష్ దాసాంజనేయవీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటర్ కనెక్షన్ కలపాలని కోరారు. రిజర్వాయర్‌లు పూర్తిగా నిండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

గేయ రచయిత అశోక్‌తేజకు ఘన సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవాడ మానసిక వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ సినీ గేయ కవి సుద్దాల అశోక్ తేజ ను శుక్రవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. నగరంలోని ఓ హెూటల్ నందు జరిగిన మానసిక వైద్యుల సమావేశానికి అశోక్ తేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అశోక్ తేజ మాట్లాడుతూసినీ గేయాల విశిష్ఠతను గురుంచి చలోక్తులతో ఉదాహరణలతో వివరించారు.ఇంతవరకు 2200 పాటలు రాశానని, 16 పుస్తకాలు రచించినట్లు తెలిపారు. జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డికి తాను ఏకలవ్య సిస్యుడని తెలిపారు.తన ఊరి పేరు సుద్దాలను తన పెరుగా మారిపోయిందని అన్నారు. అన్ని రకాల పాటలు రాశానని ఆర్ ఆర్ ఆర్ సినిమాలో కొమరం భీముడూ...,కొమ్మా ఉయ్యాల. ,ఒ సేయ్ రాములమ్మ , నిన్నే పెళ్లడుతా, ఫడా, వచ్చిన పాటలు తెలుగు వారిని ఎంతో అలరించయని తెలిపారు. శ్రీ శ్రీ, వేటూరి

తరువాత చిరంజీవి నటించిన ఠాగూర్ సినిమాకు తాను రాసిన నేను సైతం పాటకు జాతీయ ఉత్తమగేయ రచయిత అవార్డు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఇండ్లాస్ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, ప్రముఖ మానసిక వైధులుడాక్టర్ రాధికా రెడ్డి, అయోధ్య, విశాల్, నవీన్, పలువురు పాల్గొన్నారు.

వార్షిక మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణం చెరువు బజార్ సాయినగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 23 వార్షిక మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆలయ ధర్మకర్త తమవరపు మల్లికార్జునరావు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు దెందులూరి కృష్ణశాస్త్రి సుప్రభాత సేవ, కాగడ హారతి, గణపతి పూజ, తదితర పూజలు నిర్వహించారు. సామూహిక పంచామృత అభిషేకాలు జరిగాయి. సాయంత్రం సహస్రదీపోత్సవం పల్లకి సేవ ఊరేగింపు నిర్వహించారు.

ఇంటెలెక్ట్ డిజిటల్ కోర్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సహకార బ్యాంకుల కోసం ఇమాక్ ఎఐ కంపోజ్డ్ ఇంటలెక్ట్ డిజిటల్ కోర్‌ను ప్రారంభించినట్లు ఇంటెలెక్ట్ సంస్థ సీఈవో రమణన్ ఎస్.వి. తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సహకారబ్యాంకుల కార్యకలాపాలను విపరీతంగా వృద్ధి చెందడానికి , డిజిటల్ ఇంఇయా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఊతమిస్తుందన్నారు. ఇంటెలెక్ట్ అనేది ఓపెన్ ఫైనాన్స్ ఫ్లాట్‌ఫారమ్ అయిన ఫస్ట్ పల్స్ థింకింగ్ ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు.సమకాలీన బ్యాంకింగ్ వ్యవహారాల్లో కస్టమర్ల అంచనాలు పెరిగాయన్నారు. ప్రస్తుతం యూపిఐ సేవలతో పాటు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించే సామర్థ్యం రోజురోజుకూ పెరుగుతుందని దీనికి అనుగుణంగా బ్యాంకింగ్‌లో కూడా మార్పులు చేస్తున్నారనివాటిని తమ సంస్థ ఎప్పటికపుడు అందిస్తుందన్నారు.

లైఫ్‌స్టైల్ సేల్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ ఫ్యాషన్ సంస్థలలో ఒకటిగా ఉన్న లైఫ్ స్టైల్ అతిపెద్ద సేల్‌ను ప్రారంభించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె. సుబాష్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని లైఫ్ స్టైల్ షోరూమ్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఈనెల 7వ తేదీ నుండి లైఫ్ స్టైల్ సేల్‌ను ప్రారంభించామని వినియోగదారుల వద్ద నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. లైఫ్ స్టైల్ షోరూమ్ వద్ద కొనుగోలు జరిపిన వినియోగదారులు 50 శాతం వరకు రాయితీని పొందవచ్చని తెలిపారు. ప్రముఖజాతీయ, అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ నుండి తాజా ట్రెండ్ యొక్క విస్రృతమైన ఎంపికతో లైఫ్ స్టైల్ సేల్‌ను ప్రారంభించామని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హెచ్‌ఎండి 105 ఫోన్ విడుదల

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రముఖ హెచ్‌ఎండి సంస్థ తనఫీచర్ ఫోన్ 105ను విడుదల చేసినట్లు సంస్థ రీజనల్ ఇన్‌చార్జి కె. వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీచర్ ఫోన్లలో హెచ్‌ఎండి 105 పరికరం అత్యున్నతంగా సర్వీసు సేవలను అందిస్తుందన్నారు. అసాధారణమైనపనితీరు, సొగసైన డిజైన్, కంపెనీ నూతన ఉత్పత్తులను ఆవిష్కరించేందకు హెచ్‌ఎండిసంస్థ ముందుంటుందని తెలిపారు. హెచ్‌ఎండి ఫోన్‌లు విశ్వసనీయతతో పాటు యుపిఐ సౌలభ్యం, యాక్సెసిబిలిటీని అందిస్తుందన్నారు.వినియోగదారులు స్మార్ట్ ఫోన్‌లేకుండా కూడా యూపిఐ చెల్లింపు లావాదేవీలను సురక్షితంగా, సజావుగా నిర్వహించడానికి ఇది వీలు కల్పిస్తుందన్నారు.

నొప్పుల నివారణకు మూవ్ కూల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ నొప్పి ఉపశమన బ్రాండ్ మూవ్ నొప్పినివారణ కోసం మూవ్ కూల్ సరికొత్త ఉత్పత్తిని మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ రీజనల్ మార్కెటింగ్ హెడ్ కనికా తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో నూతన ఉత్పత్తి గురించి సంస్థ మార్కెటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. మెంథాల్ యొక్క కూలింగ్ పవర్‌తో ఈ కొత్త ఉత్పత్తి చురుకైన జీవనశైలి కారణంగా గాయాలు, బెణుకులు, కండరాల నొప్పి స్ట్రెయిన్ కారణంగా కీళ్ల, కండరాల నొప్పి నుండి ఉపశమనం అందించడానికి దీనిని ప్రత్యేకంగా రూపొందించారని తెలిపారు మారుతున్న జీవనశైలితో పాటు క్రీడలు, ఫిట్‌నెస్ కుసంబంధించిన గాయాలు, మరింత నొప్పులకు ఉపశమనం కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా కీళ్లనొప్పుల నుండి వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందన్నారు.

దుర్గగుడికి పెరిగిన రద్దీ

యాత్రికులకు కల్పించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇఒ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శుక్రవారం సందర్భంగా అమ్మవారి, స్వామి వారి దర్శనార్థం యాత్రితకులు, యాత్రికులు విశేషంగా తరలివచ్చారు. వీరి రద్దీ, మరియు వేసవి దష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఆలయ ఈవో కె.ఎస్. రామారావు పర్యవేక్షణ నిర్వహించారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ స్వామి వారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతి కళ్యాణం మరియు ఇతర సేవల యందు యాత్రికులు పాల్గొన్నారు. వేసవి సందర్భంగా యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశారు. శుక్రవారం యాత్రికుల రద్దీ సందర్భంగా ఈవో పలు కౌంటర్లను, ఆలయ ట్రాన్స్‌పోర్టు బస్సులలో ప్రయాణించే యాత్రికుల ఇబ్బందులు, వసతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, యాత్రికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు స్వీకరించారు. శుక్ర, శని, ఆది వారాలలో యాత్రికుల రద్దీ దృష్ట్యా కార్యాలయం సిబ్బందికి ఈవో ప్రత్యేక విధులు కేటాయించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.